# బలిపీఠం

ఎ.యస్. రావ్

"అమ్మాయిగారూ, అయ్యగారు పిలుస్తున్నారు."

నవ్య వేళ్ళు టైప్ రైటర్ మీద ఆగాయి. తలయెత్తి గురవయ్య వేపు చిరునవ్వుతో చూసిందామె. ఈ అర గంటలో తనని 'అయ్యగారు' ఆరుసార్లు పిలిచారు.... మెల్లిగా లేచి స్వింగ్ డోర్స్ వైపు నడిచిందామె.

వెడల్పాటి టేబుల్ వెనక రబ్బరు బొమ్మలా కూచున్న సక్సేనా ఆమెని అదోలా చూశాడు. పర్మనెంట్ గా అతని మొహాన్ని అంటిపెట్టుకుని వుండే చిరునవ్వు యెక్కడికో వెళ్ళినట్టుంది.

"మిస్ నవ్యా, డాక్టర్ జగన్నాథ్ ఫోన్ చేశాడు. ఆయామ్ సారీ....మీ నాన్నగారికి స్ట్రోక్....మీ అమ్మగారు నీకు ఫోన్ చేయమన్నారుట.. డాక్టర్ జగన్నాథ్ నీకోసం కారు పంపిస్తున్నాడు...."

నవ్య శరీరం ఒక్కసారిగా చల్లబడింది. నాన్నకి హార్టుస్ట్రోక్.... రెండోసారి! రెండోసారి వస్తే ప్రమాద

మన్నాడు డాక్టర్....ఆమె మొహంలోని కంగారుని సక్సేనా జాలిగా చూశాడు. "డాక్టర్ జగన్నాథ్.... మా ఫామిలీ డాక్టర్ కాదు....నాన్న...." ముందున్న కుర్చీని ఆమె చేతులు గట్టిగా పట్టుకున్నాయి.

"మీ ఫామిలీ డాక్టర్ సమయానికి లేదేమో!" అంటూ సక్సేనా తన ముందున్న కవర్ని ఆమెవేపు చాచాడు. "నవ్యా, ఈ వెయ్యిరూపాయలు వుంచుకో. అవసరం రావొచ్చు. ఇంకా కావలిస్తే సంకోచించకుండా అడుగు...."

నవ్య వణుకుతున్న చేత్తో కవర్ని అందుకుంది. "థాంక్స్...."

"ఫర్గెటిట్. బయల్దేరు. డోంట్ గెట్ వర్రీడ్. యువర్ డాడీ విల్ బీ ఆల్ రైట్!" సక్సేనా నవ్వుతూ అన్నాడు "అవసరమైతే రేపు లీవు తీసుకో."

నవ్య మళ్ళా అతనికి థాంక్స్ చెప్పి ఇవతలికి నడిచింది. తన సీటు దగ్గరికి వెళ్ళి, టేబుల్ మీదున్న పర్సుని అందుకుని గుమ్మంవేపు కదిలింది. వరండాలో గురవయ్య ఆమెకి యెదురొచ్చాడు. అతని పక్కనే వైట్ యూనిఫామ్‌లో వున్న పొడుగాటి వ్యక్తి వున్నాడు.

"అమ్మాయిగారూ....ఈయన మీకోసం వచ్చారు.." అన్నాడు గురవయ్య.

"మీకోసం డాక్టర్ జగన్నాథ్ గారు కారు పంపించారు...." అన్నాడు యూనిఫామ్‌లోని వ్యక్తి మూరంగా ఆగి.

"నాన్నకి....ఎలా వుంది?" నవ్య కంఠం వణికింది.

"ఇన్టెన్సివ్ కేర్లో ఉంచారు. మీ ఫామిలీ డాక్టర్ నిత్యానందంగారు కూడా వున్నారు...." అన్నాడతను.

సత్య అతన్ని ఆందోళనతో చూసింది. డా॥ నిత్యానందంగారికి లాంగ్ లేదంటే, జబ్బు తీవ్రంగానే వుండి వుండాలి.

"....ప....దం....డి...." అందామె అతి ప్రయత్నం మీద.

అతను కారు డోర్ తెరిచాడు. సత్య ఎక్కి కూచుంది. కాసేపట్లో కారు కదిలింది. సత్య కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. ఎప్పుడూ నవ్వుతూ వుండే తండ్రి మొహం ఆమె కళ్ళముందు ప్రత్యక్షమైంది. నాన్న క్షేమంగా వుండాలి. నాన్నకి చాలా బాధ్యతలున్నాయి. తనకీ, చెల్లికీ పెళ్ళిళ్ళు... తమ్ముడి చదువు....

కారు మలుపులు తిరుగుతూ వెళ్తోంది. తనలోని కంగారుని గ్రహించిన డ్రైవరు కార్ని వేగంగా పోనిస్తున్నాడు. వేగం తగ్గకుండా కారు మలుపు తిరిగింది. తూలిపడబోతూ ఆపుకుని, సత్య కిటికీగుండా చూడ్డానికి ప్రయత్నించింది. అద్దం పైకి ఎత్తబడింది. అద్దాన్ని కిందికి దించడానికి ఆమె చెయ్యి కదిలింది. సడన్ బ్రేకుతో కారాగింది.

డ్రైవర్ కిందికి దిగి, ఆమెవైపు డోర్ని తెరిచి, దూరంగా జరిగాడు. సత్య ఆదరాబాదరా కిందికి దిగింది. కారు పోర్టికోలో ఆగి వుంది. ఆమె అతన్ని ప్రశ్నార్థకంగా చూసింది.

"నాన్నగారు సెకండ్ ఫ్లోర్లో వున్నారు. రండి...." అంటూ అతను డోర్ని మూసి, కదిలాడు. సత్య అతన్ని వెంబడించింది. అతను లిఫ్ట్ వైపు దారితీశాడు.

"అమ్మగార్ని ఇన్సెంటివ్ వార్డుకి తీసికెళ్ళు" అన్నాడతను యూనిఫామ్డ్ లిఫ్ట్ బాయ్‌తో. సత్య

లిఫ్ట్‌లో దూరింది. కాసేపట్లో లిఫ్ట్ ఆగింది. నవ్య ఇవతలికి జరిగి ఆత్రంగా అటూ ఇటూ చూసింది. లిఫ్ట్‌బాయ్ కదిలాడు.

మధ్యలో వున్న గది తలుపు ముందు ఆగాడు. తలుపు తెరిచి, తల లోపలికి దూర్చి క్షణకాలం చూసి వెనక్కి జరిగాడు. తలుపుని కొంచెం లోపలికి తోసి వినయంగా పక్కకి జరిగాడు.

“లోపలికి వెళ్ళండి” అన్నాడతను నవ్యతో. నవ్య దడదడ కొట్టుకుంటున్న గుండెతో లోపలికి జరిగింది. తలుపు మూసుకుంది. ఆమె కళ్ళు ఆత్రంగా గదంతనీ వెతికాయి. చిన్న గది. ఖాళీగా వుంది. ఎదురుగా వున్న గుమ్మంమీద ఆమె చూపులు వాలాయి. 'నో అడ్మిషన్' అని ఆంగ్లంలో రాసుండిన బోర్డు గుమ్మంమీద వేళ్ళాడుతోంది. నవ్య వేగంగా అటు వైపు నడిచింది. వణికే చేత్తో డోర్ హాండిల్ని తిప్పింది. తలుపు చప్పుడు చేయకుండా లోపలికి జరిగింది.

నవ్య గదిలోకి దూరింది. గది మధ్యలో మంచం వుంది. ఆమె చూపులు మంచంమీద వెల్లకిలా పడుకున్న వ్యక్తిమీద ఆగాయి. నవ్య కళ్ళు ఆశ్చర్యంతో విచ్చుకున్నాయి. ఆ వ్యక్తి తన తండ్రి కాదు ... నాన్న ఎక్కడున్నాడు ...?

## 2

మంచంమీద వెల్లకిలా పడుకున్న వ్యక్తి లేచి, కూచుని కాళ్ళని కిందికిదించాడు. చూడీదార్ పైజామా. పసుప్పచ్చ సిల్కు జుబ్బా. వంకీలు తిరిగిన జుట్టు. సన్నటి మీసాలు. తెల్లటి పళ్ళు నవ్యవైపు మెరుస్తున్నాయి. నవ్య అతన్ని ప్రశ్నార్థకంగా చూసింది. “డాక్టర్ ....”

"డాక్టర్ కావాలనే ప్రయత్నించాను. కానీ లాభం లేకపోయింది. మెడిసిన్ మనకి కొరుకుడు పడలేదు!" అన్నాడతను నవ్వుతూ.

నవ్య అతని చిన్న చిన్న కళ్ళల్లోకి అర్థంకానట్టు చూసింది. గదిలోని ఎయిర్ కండిషన్డ్ వాతావరణం ఆమె మొహంమీద చెమటని ఆర్పలేకపోతోంది.

"నా...న్న...."

అతను మెల్లిగా లేచి, ఎత్తుగా నిల్చున్నాడు. "ఓహ్ నాన్న....యస్. మీ నాన్న గురించి మరిచేపోయాను.." అంటూ అతను వేళ్ళమధ్య పొగలు చిమ్ముతున్న సిగరెట్ని టేబుల్ మీదున్న యాష్ ట్రేలో పడేశాడు.

నవ్య అతన్ని అయోమయంగా చూస్తోంది. ఎవరితను? డాక్టర్ కాదు....నాన్న యెక్కడున్నాడు?

"మీ నాన్న ఎక్కడ వుండాలో అక్కడే వున్నాడు. నువ్వే యెక్కడికి రావాలో అక్కడికే వచ్చావు...." అతను ఆగి ఆమెవైపు నవ్వుతూ చూశాడు.

"వాటీజ్ దిస్? ఎవరు నువ్వు? నాన్న ఎక్కడున్నాడు?" నవ్య ఆత్రంగా ప్రశ్నించింది.

"నేనెవరో నీకు అనవసరం. నీతో అర్జెంటు పని వుండి, ఇలా పిలిపించాను. పిట్టలు పట్టేవాడు వలదాకా గింజలు చల్లి పిట్టల్ని ఆకర్షించినట్టు మీ నాన్న పేరు చెప్పి నిన్ను ఇక్కడికి ఆకర్షించాను...."

నవ్య ఉలిక్కిపడింది. తన తండ్రికి సీరియస్‌గా వుందని యేమార్చి తనని ఇక్కడికి రప్పించాడు! అంటే, తన తండ్రి ఆరోగ్యం బాగానే వుందన్నమాట! నవ్య తేలిగ్గా నిట్టూర్చింది. అయితే ఏదో భయం ఆమె హృదయాన్ని అదేక్షణంలో ముళ్ళపిడికిలిలా బిగించింది, తను

# 8

## ఇక్కడికి ఎందుకు తీసుకురాబడింది?

ఆమె ఆలోచనల్ని పసిగట్టినట్టు అతను చిన్నగా నవ్వాడు. నవ్య కంగారు కోపంగా మారుతోంది. ఆమె గిరుక్కున వెనక్కి తిరిగింది. రెండు అంగల్లో తలుపుని సమీపించి, హాండిల్ తిప్పే ప్రయత్నం చేసింది. హాండిల్ పూర్తిగా తిరగలేదు. తలుపు లాక్ చేయబడింది. బిగ్గరగా ధ్వనించిన అతని నవ్వు ఆమెని విసురుగా వెనక్కి తిప్పింది. నవ్య నిప్పులు కక్కుతూ అతన్ని చూసింది.

"నేను అనుకుంటేగానీ, నువ్వు బైటికి వెళ్ళలేవు!" అతను సగర్వంగా అన్నాడు.

నవ్య పెదవులు వణికాయి. "ఏమిటీ నీ దౌర్జన్యం? నువ్వెవరు?" అరిచిందామె.

"మూడో ప్రశ్న—'ఎందుకు పిలిపించారు?'—అని నువ్వు అడగాలి! అడక్కపోయినా ఫర్వాలేదు. ఈ రోజు ఇప్పుడు నీతో నాకు పని వుంది. ఆ పని చేస్తావ్; క్షేమంగా తిరిగి వెళ్ళిపోతావ్!" అన్నాడతను జుబ్బా జేబులోకి చేతిని పోనిస్తూ.

నవ్య అర్థంకానట్టు చూసింది. అతను ఆమెవైపు ఠీవిగా కదిలాడు. కొంచెం దూరంలో ఆగాడు. అతని చెయ్యి జుబ్బా జేబులోంచీ ఇవతలకి వస్తోంది. నవ్య కంగారుతో తలుపుకి వీపు ఆనించి, అతుక్కుపోయింది. అతని చెయ్యి తటాలున కదిలింది. నాలుగు కలర్ ఫోటోలు నవ్య దగ్గరగా నేలమీద పడ్డాయి. అప్రయత్నంగా ఆమె వాటివేపు చూసింది.

నవ్య గుండె దడదడ కొట్టుకుంది. కళ్ళు తిరుగుతున్నట్టనిపించిందామెకి. ఆమె చేతుల్లోంచీ పర్సు కిందపడిపోయింది. ఆమె కళ్ళకి రెప్పలున్న సంగతిని మరిచి

పోయింది.

నాలుగు పోజుల్లో తన ఫోటో రంగుల్లో అవుపిస్తోంది. తన మొహంమీద చిరునవ్వు నాట్యం చేస్తోంది....తన వొంటిమీద....తన వొంటిమీద నూలుపోగుకూడా లేదు!

నవ్య తన కళ్ళని నమ్మలేకుండా వుంది. ఆమె తలలో రాకెట్లు దూసుకుపోతున్నాయి. రెండు చేతుల్లో కణతల్ని నొక్కుకుందామె. తను బుద్ధి తెలిసిన దగ్గర్నుంచీ యెప్పుడూ ఇలా, ఈ ఫోటోల్లోలా దిగంబరంగా వుండలేదు! తనని యెవరు ఫోటో తీశారు? ఈ స్థితిలో ఎవరు యెప్పుడు తీశారు? తను ఎప్పుడూ లేని ఈ స్థితిలో దారుణమైన పోజుల్లో ఎవరు ఫోటోలు తీశారు? ఇదంతా కలా, నిజమా?

"నవ్యా, ఆ ఫోటోల్ని తీసుకో. కావాలంటే నా దగ్గర ఇంకా వున్నాయి!" నవ్వుతున్న అతని కంఠం ఆమెని హెచ్చరించింది. త్రుళ్ళిపడి నవ్య అతన్ని ఆదుర్దాగా చూసింది. ఆమె శరీరంమీద తేళ్ళూ జెర్రులూ పాకినట్టుంది. అర్థంకాని సిగ్గుతో అవమానంతో ఆమె శరీరం కంపించుకుపోతోంది. నెత్తురు పూర్తిగా ఇంకిపోయిన ఆమె మొహాన్ని అతను సంతృప్తితో చూశాడు.

"వివిధ పత్రికల్లో,—బూతు పత్రికల్లో ఈ ఫోటోలు అచ్చవడం నీకు ఇష్టంలేదనుకుంటాను...." అంటూ ఆగి, సిగరెట్ ముట్టించాడతను. నవ్య దిక్కుతోచనట్టు అతన్ని చూసింది.

"కావాలంటే, ఈ ఫోటోల్నీ, నెగటివ్స్‌నీ నీకు ఇచ్చేస్తాను....అయితే దానికి ప్రతిఫలంగా నువ్వు ఆ ఫోటోల్లోలా తయారై ఈ మంచంమీదికి చేరాలి!" సిగరెట్ పొగ ఊదుతూ నవ్వాడతను.

నవ్య శరీరం ఒక్కసారిగా చల్లబడింది. నాలుక తడి ఆరిపోతూ మందంగా తయారవుతున్నట్టు ఆమె గుర్తించింది. "నో!" అప్రయత్నంగా, కీచుగా అరిచిందామె. "ఈ .... ఫోటోలు .... ఎక్కడివి?" తడబడుతూ అడిగిందామె.

"డోంట్ వర్రీ ఎబౌట్ సచ్ థింగ్స్! చెప్పింది చేసి, వాట్ని పట్టుకెళ్ళావా?"

"నో! ఇది అన్యాయం! నువ్వు...."

"ష్! నో టాక్! ఉపన్యాసాలంటే నాకు పరమ చిరాకు! నీ కాళ్ళ దగ్గరున్న ఫోటోల్లోలా తయారై నువ్వు మంచం ఎక్కకపోతే తలుపులు తీసేస్తాను. వెళ్ళిపోవచ్చు! అయితే నీతో బాటు నీ వెనకాలే ఈ ఫోటోలూ రెక్కలు కట్టుకుని ఎగిరిపోతాయ్. ఆరడజను పత్రికల్లో అచ్చై వేలాది కళ్ళకు విందుచేస్తాయ్. ఆ తరవాత ఫోటోల కోసం ఫోటోగ్రాఫర్లు నీ ఇంటిముందు క్యూలో నించుంటారు!"

వణుకుతున్న చేతుల్ని పిడికిళ్ళుగా బిగించింది నవ్య. వేడిగా కిందికి జారుతున్న కన్నీళ్ళగుండా అతన్ని చూసింది. "నన్ను అన్యాయం చేయొద్దు.... పెళ్ళి కావాల్సినదాన్ని....ప్లీజ్...." ఎక్కిళ్ళు ఆమె కంఠానికి అడ్డు తగిలాయి.

అతను చిన్నగా నవ్వాడు. "నీ పెళ్ళికి నేను అడ్డు రాను. చెప్పినట్టు చేయకపోతే ఈ ఫోటోలు అడ్డొస్తాయి!"

వణుకుతూ నవ్య కిందపడున్న ఫోటోల వేపు చూస్తూ కిందికి వంగింది. కాళ్ళదగ్గర పడున్న పర్సుని అందుకుంది. ఆమె కళ్ళు చెదిరినట్టున్నాయి. రెప్పలు టపటపలాడించి,

నీటి ధారని తొలగించి, ఆశ్చర్యంగా చూసింది. ఆమె గుండె వేగం పెరిగింది. ఫోటోలో....నడితొడ లోపలి భాగంలో వేడల్పాటి మచ్చ ఆమె దృష్టిని ఆయస్కాంతంలా ఆకరిస్తోంది. నాలుగు ఫోటోలమీదుగా ఆమె చూపులు పరుగెట్టాయి. ఉద్రేకంతో డప్పులా మోగుతున్న గుండెని అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నిస్తూ ఆమె లేచి నిలబడి, అతని ముఖంలోకి సూటిగా చూసింది. ఏదో ధైర్యం, ఆవేశం ఆమె రక్తంలో ఉరకలెత్తుతున్నాయి.

"యూ బాస్టర్డ్!" నవ్య కంఠంలో ఇప్పుడు వణుకు లేదు. ఆమె కళ్ళల్లో ఇందాకటి తడిలేదు.

"యస్?" అతను ఎగతాళిగా అన్నాడు.

"ఎవతో సిగ్గులేనిదాని ఫోటోకి నా తలని అతికించి నన్ను భయపెట్టాలని చూస్తున్నావా? నీ అంతు చూస్తాను! యూ స్కౌండ్రల్! యూ...."

"హోల్డాన్! తెలివిగా కనిపెట్టావ్! ఇంటలిజెంట్ బిచ్! ఫోటోలోని పుట్టుమచ్చ నీకు లేదని అర్థమవుతోంది. ఆల్ రైట్. అది, నీకు అంతగా ఉపయోగించదు! ఎందుకంటే నీ ఫోటో చూసిన ప్రతివాడికీ అవయవాల్ని నగ్నంగా చూపించి, ఫోటే నీది కాదని నువ్వు చెప్పలేవు! మీ నాన్నకూడా ఈ ఫోటో తన కూతురిదే అనుకుంటాడు! నీ అసలు ఫోటోను చూపేగానీ అతను నమ్మడు. నీ 'అసలు' ఫోటోను తయారుచేసి నువ్వతనికి చూపించలేవు!"

నవ్య ఆందోళనతో చూసింది. ఆమె గుండె వొక్కసారి ఆగి, మళ్ళీ పరుగెత్తడం ప్రారంభించింది. ఔను. ఆ ఫోటోలోవున్నది తను కాదని నమ్మించడం అంత సులభ

ఛంకాడు....అది అసాధ్యం! వణుకుతున్న పెదవుల్ని అర చేత్తో కప్పుకుంది నవ్య. మళ్ళీ పొంగుతున్న కన్నీళ్ళ గుండా ఆ కిరాతకుడిని చూసింది. తనదికాని తన ఫోటో తనని గడగడలాడిస్తోంది.

"ఉంటావా? వెళ్తావా?" అతను వెటకారంగా అడిగాడు. నవ్య చెయ్యి ఆవేశంతో కదిలింది. పర్సు చక్రంలా తిరుగుతూ అతనివైపు దూసుకెళ్ళింది.

అవలీలగా పర్సుని పట్టుకుని అతను మంచంమీదికి గిరాటేశాడు. మెల్లిగా ఆమెవైపు అడుగులేశాడు. కింద పడున్న ఫోటోల్ని ఏరి, చేత్తో పేకముక్కల్లా పట్టుకున్నాడు. ఆమెవైపు నవ్వుతూ చూశాడు.

"నీకు రెండు నిమిషాలు గడువిస్తు. అవ్వ కావాలో, బువ్వ కావాలో తేల్చుకో!" అన్నాడతను నవ్వుతూ. అతని కళ్ళు నవ్వడంలేదని నవ్య గుర్తించింది.

"నీకు డబ్బు కావాలంటే ఇస్తాను....నన్నొదిలేయ్. ప్లీజ్...." అందామె గద్గద కంఠంతో.

"డబ్బు! నీ దగ్గర, మీ నాన్న దగ్గర డబ్బెంతుందో నాకు తెలుసు! నాక్కావాల్సిన డబ్బు ఇవ్వాలంటే నువ్వు మరెవరికో నీ శరీరాన్ని తాకట్టు పెట్టాలి! ఆ పనేదో ఇక్కడే చేయొచ్చుగా!" అతని కంఠంలో నిర్లక్ష్యం ధ్వనించింది.

నవ్య అతన్ని అయోమయంగా చూసింది. "నువ్వెవరో నాకు తెలియదు. నేను నీకు ఏ అపకారమూ చేయలేదు! ఎందుకు నన్ను పీడిస్తున్నావ్?....ఎందుకు నన్ను...."

అతని మొహంమీద నవ్వు మాయమైపోయింది. కళ్లలో ఏదో ఆగ్రహం కత్తికొనలా తళుక్కుమంది. "నీ నిర్లక్ష్యం, అహంకారం ఇంకా అట్లాగే వున్నాయ్!

కాలేజీ రోజుల్నుంచీ నువ్వు మారలేదన్నమాట! కనీసం నన్ను—ఆ రోజుల్లో నీ కాళ్ళ దగ్గరికి దొర్లుతూ వచ్చి, నీ స్నేహంకోసం, ప్రేమకోసం అర్రులు చాచిన నన్ను గుర్తుంచుకోలేదన్నమాట!" ఆగి, అతను నిట్టూర్చాడు.

నవ్య అతన్ని ఆశ్చర్యంగా చూసింది. కాలేజీరోజులు! నాలుగేళ్ళ క్రితం ఇతన్ని తను చూసిన గుర్తేలేదు! ఎవరితను? పిచ్చివాడా?

"అందగత్తెననే గర్వంతో ఆ రోజుల్లో నన్ను నువ్వు గడ్డిపోచలా చూశావు. నా ఉనికినే నువ్వు గుర్తించలేదు! నవ్యా, నా హృదయాన్ని గాయపరిచావు! నీమీదున్న కోరిక నాలో పెరుగుతూనే వుంది. ఆ కోరికను, ఇప్పుడు, ఈ విధంగా కసితో తీర్చుకోబోతున్నాను; తీర్చుకుంటాను!"

నవ్య అతన్ని కన్నీళ్ళతో ఆశ్చర్యంగా చూసింది. "నిజంగా నువ్వెవరో నాకు తెలీదు. నేను ఎవర్నీ అవమానించలేదు. బాధ పెట్టలేదు...."

"చాలామంది కుర్రాళ్ళు నీకోసం అర్రులు చాచారు. అందర్నీ నువ్వు తృణీకారభావంతో పురుగుల్లా చూశావు. అందరూ నిన్ను మరిచిపోయి జీవితంలో—పెళ్ళిళ్లతో సర్దుకుపోయారు! నేను అందరిలాంటివాణ్ని కాను! నువ్వు మరిచిపోయినా నేను మరిచిపోను!" అతని కంఠం కసితో పదునెక్కినట్టుంది.

"ప్లీజ్....నన్ను వొదిలేయ్.... ఆ నకిలీ ఫోటోలు ఇచ్చేయ్...." నవ్య తడబడుతూ అడిగింది.

అతను తల అడ్డంగా వూపుతూ చిరునవ్వు నవ్వాడు. "నకిలీ ఫోటోలు! అసలు బొమ్మ అడమన్నట్టు అడితే గానీ ఈ నకిలీ బొమ్మలు చేతికి చిక్కవు!" నవ్వుతూ

ఆగాడతను. "వంటింట్లోకి వచ్చేసిన ఉండేలు కత్తి కిందికి చేరకుండా తప్పించుకోలేదు!"

నవ్య కంగారుగా చూసింది. అతను నిర్లక్ష్యంగా నవ్వాడు.

"అర్థంకాలేదా? నా నాగస్వరానికి అనుగుణంగా నువ్వు ఆడకపోతే, నేనే ఆడిస్తాను; పారను ఖాళీచేసి!" అతని కళ్ళు ఆమె ఊదారంగు దుస్తుల్ని అర్థవంతంగా, ఆశగా చూశాయి. "నేను చెయ్యిచేసుకునే పరిస్థితి కల్పించబడితే, అవసరం తీరాక కూడా ఈ ఫోటోలు నీకు ఇవ్వబడవు! మొదట్నుంచీ శ్రమపడి వీట్ని నువ్వు సంపాయించుకోవాలి!"

నవ్య కన్నీళ్ళు సన్నని బుగ్గలగుండా కాలువలుగా జారాయి. తడి ఆరిపోయిన పెదవుల్ని నాలుకతో తడపడానికి వ్యర్థ ప్రయత్నం చేసింది. ఆమెలో సాగుతున్న సంకుల సమరాన్ని నవ్వుతూ చూశాడతను.

"నవ్యా, ఇందాకా ఇష్టంలేకపోతే నువ్వు వెళ్ళిపోవచ్చన్నాను. ఇష్టం వున్నా, లేకపోయినా నువ్వు నా దప్పికనీ, ఆకలినీ తీర్చాలి!" అంటూ అతను టేబుల్ వైపు కదిలాడు. ట్రేలో వున్న జర్దా బీడాని నోట్లో దోపుకుని నమలడం ప్రారంభించాడు.

నవ్య అగ్ని కణాల్లా వున్న కళ్ళతో అతని వీపునే చూస్తోంది. ఈ విపత్తు తనకి యెందుకు సంభవించింది? తనేం చేసింది? ఏం చేయకుండా వుండిపోయింది.

అతను జుబ్బాని తీసి, కుర్చీమీదికి విసిరాడు, పైజమానితీసి, అండర్ వేర్ తో ఆమె వైపు తిరిగాడు. అతని ఛాతీని దట్టంగా కప్పిన వెంట్రుకలమీద బంగారం

గొలుసునుండీ వేళ్లాడుతోన్న పులి గోరు మెరుస్తోంది. జర్దా బీడా రసం అతని పెదాల్ని పల్చటి రక్తంలా తడుపుతోంది.

"నీకోసం రోజంతా ఇలా విగ్రహంలా నుంచోలేను. కమాన్, నీ ఫోటోలు సంపాయించుకో!" అన్నాడతను. అతని కళ్ళల్లో కాలుతున్న కోరికని, తనకి అర్థంకాని ఏదో కోరికని నవ్య ఆందోళనతో చూసింది. తన పర్సులో కత్తిలేనందుకు ఆమె విచారించింది. కత్తి వుంటే వాడిని అంతం చేయకపోయినా, తనని వాడికి బలి అవకుండా చూసుకోగలిగేది....

అతను క్షణకాలం వాలుగా నవ్యని చూశాడు. అతని చెయ్యి మెల్లిగా మంచం కిందికి సాగింది.

తలుపు దగ్గర చిన్నగా చప్పుడైంది. నవ్య ఉలిక్కిపడి తొంగి చూసింది. కారు డ్రైవ్ చేసుకువచ్చిన వ్యక్తి తలుపు మూసి, అతనివైపు వినయంగా, ప్రశ్నార్థకంగా చూశాడు.

"మంత్రాలకు చింతకాయలు రాలేలా లేవు. కోడి పెట్టకు ఈకలు వొలిచేయ్!" అన్నాడతను. అతని కంఠంలో అధికారం ధ్వనించింది. డ్రైవర్ నవ్యముందుకి జరిగాడు. అతని చూపులు నవ్య పైటమీద నిలిచాయి. చిరునవ్వుతో అతని పెదాలు కొద్దిగా విచ్చుకున్నాయి. నవ్య అతన్ని అర్థంకానట్టు చూసింది.

అతని చెయ్యి పాంటుజేబులోకి వెళ్ళింది; ఇవతలికి వచ్చింది. అతని వేళ్ళ మధ్య ప్రత్యక్షమైన ఎర్రటి పిడి వున్న కత్తిని చూసి నవ్య ఉలిక్కిపడింది. అతను నీడలా ఆమె దగ్గరగా కదిలాడు. నవ్య బిగ్గరగా కేకపెట్ట బోయింది. కత్తి చల్లగా ఆమె చెవిమీద ఆనింది. గుట

కలు మింగుతూ, కన్నీళ్ళతో చూసింది నవ్య.

“కదిలే కత్తి రక్తాన్ని రుచిచూస్తుంది!” అన్నాడతను. అతని ఎడమ చెయ్యి ఆమె భుజం వేపు సాగింది.

“ఇతని సహాయం అవసరం లేదు! బైటికి పంపేయ్!” తన కంఠంలో ధ్వనించిన నిర్ణయం నవ్యకే ఆశ్చర్యాన్ని కలిగించింది.

“గోపీ, వెళ్ళు. నీ పని చూసుకో” అన్నాడతను విజయగర్వంతో.

కత్తి దూరంగా కదిలింది. గోపీ నవ్వు మొహంతో కదిలాడు. తలుపు తెరుచుకుంది; మూసుకుంది.

నవ్య రెప్పవేయకుండా అతన్నే చూస్తోంది. వణుకుతున్న ఆమె చేతులు కదిలాయి. ఊదారంగు చీర ఆమె కాళ్ళ చుట్టూ కుప్పగా పడింది. అతని కళ్ళు గుండ్రంగా తయారవుతున్నాయి. జర్దాని నములుతున్న అతని నోరు కదలడం మానేసింది. మహిషాసురుడిని సంహరించబోయే భద్రకాళి తనలోని కరుణనీ, శాంతాన్నీ విసర్జించినట్టు నవ్య తన దుస్తుల్ని విసర్జించింది. నెత్తురు గుంటల్లా వున్న కళ్ళతో తదేకంగా అతని కళ్ళలోకే చూస్తూ మంచం వేపు కదిలింది.

పర్వతాల మధ్య లోయలో సన్నగా ప్రవహించుకుపోతున్న నదిలా సాగుతున్న ఆమె కన్నిటిని తృప్తికరంగా చూస్తూ అతను కదిలాడు.

# 3

చెదిరిపోయిన ముంగురులు, నుదురంతా అలుక్కుపోయిన తిలకం, ఉబ్బిన పెదవులు, ఎర్రగా చూస్తున్న పెద్ద పెద్ద కళ్ళు, పర్సుని చేత్తో పట్టుకొని తన ముందు నించున్న నవ్యని అతను చిరునవ్వుతో చూశాడు.

పైశాచికమైన తృప్తి, విజయగర్వం అతని మొహంలో నాట్యం చేస్తున్నాయి.

"థాంక్స్ హనీ. ఇంతకాలం నిన్ను ఊహించుకుంటూ ఎందరో ఆడాళ్ళలో నిన్ను చూసుకునే ప్రయత్నం చేశాను. కానీ, గన్నేరులో గులాబీ కనిపించిందని ఇవాళ తెలుసుకున్నాను! థాంక్స్ ఎగైన్!" అన్నాడతను నవ్వుతూ.

నవ్య తదేకంగా అతని మొహంలోకి చూసింది. కుడి చేతిని అతనివైపు చాచింది. "ఫోటోలు.... నెగటివ్ లు" అంది కష్టంగా.

అతను ఉషారుగా నవ్వాడు. "నీలో అందం, ఆకర్షణా, ధైర్యం, తెలివీ అన్నీ వున్నాయ్. అందుకే నీకోసం పిచ్చెత్తిపోయాను...."

"ఫోటోలు; నెగటివ్ లు."

అతను నవ్వు ఆపేసి భుజాలు ఎగరేశాడు. వొంగి, తలగడ కిందికి చేతిని పోనిచ్చాడు. ఒక కవర్ని తీసి ఆమెవైపు విసిరాడు. కిందపడిన కవర్ని నవ్య అందుకుంది. అందులోంచీ ఇవతలికి లాగిన ఎనిమిది ఫోటోల్నీ, నాలుగు నెగటివ్స్‌నీ పరీక్షగా చూసి, పర్సులో పడేసుకుంది. అతన్ని సూటిగా చూసింది.

"ఇందాకా నాకు చూపించిన నాలుగు శాంపుల్స్" అంది.

మళ్ళా నవ్వుతూ అతను మంచంమీంచీ లేచాడు. కుర్చీమీద పడున్న జుబ్బాజేబులోంచీ నాలుగు ఫోటోల్ని తీసి ఆమెకి అందించాడు. నవ్య వాట్ని పర్సులో పడేసుకుంది. ఏదో గుర్తువచ్చినవాడిలా అతను మళ్ళా జుబ్బా

జేబులోకి చేతిని పోనిచ్చాడు. పర్సుని ఇవతలికి లాగి వందరూపాయల నోటుతీసి ఆమెవైపు చాచాడు.

"టాక్సీకి!" అన్నాడు నవ్వుతూ, "నడవొద్దు. అలిసి పోయావ్!"

నవ్య నోటుని అందుకుంది. ఆమె వేళ్ళు కసిగా కదిలాయి కొత్త నోటు చిన్నగా చప్పుడుచేస్తూ ఆమె చేతిలో ఉండలా తయారైంది. అతన్నే చూస్తూ ఉండని నోట్లో దోపుకుందామె. అతను బొమలుముడేస్తూ చూశాడు. ఎంగిలితో మెత్తబడిన ఉండని ఇవతలికి తీసింది నవ్య.

ఆమె చెయ్యి మెరుపులా కదిలింది. కాగితంగోలీ ఫట్‌మంటూ అతని ముక్కుమీద పడింది. ఉలిక్కిపడిన అతను క్షణంలో సర్దుకొని పకలబడి నవ్వాడు. నవ్వుతూ మంచంమీద కూచున్నాడు. నవ్య వెనక్కి తిరిగి తలుపు వేపు నడిచింది. హేండిల్‌ని కదిలించి చూసి, కోపంగా వెనక్కి తిరిగి అతని మొహంలోకి చూసింది.

"తలుపు తెరవమని నీ కుక్కకి చెప్పు!" నవ్య కంఠం కొరడా దెబ్బలా ధ్వనించింది.

అతను ఆమెవైపే చూస్తూ సిగరెట్ వెలిగించాడు. పొగ ఊదుతూ ఆమెను చిరునవ్వుతో చూశాడు. "నవ్యా, ఇంతకాలం నీ అందం నన్ను రాత్రిళ్ళు నిద్రకు దూరం చేసింది. ఈ క్షణంనుంచీ నీ అందం నన్ను పగలుకూడా నిద్రపోనియ్యదు....ఎల్లుండి సాయంత్రం కారు నీ ఆఫీసు దగ్గరకు వస్తుంది. ఎక్కి, వచ్చేయ్!"

నవ్య అతన్ని వెటకారంగా చూసింది. "డోంట్ డ్రీమ్; బాస్టర్డ్!"

అతను బిగ్గరగా నవ్వాడు. "కలలు కాదు, హనీ,

కఠిన సత్యం!"

నవ్య కళ్ళు చిట్లిస్తూ చూసింది.

"ఆఫ్‌కోర్స్, మాట ప్రకారం ఆ ఫోటోలూ, నెగటివ్‌లూ అన్నీ నీకు ఇచ్చేశాను. ఎందుకంటే, తలా, మెలా—అంతా నీవే వున్న అసలు ఫోటోలు ఇప్పుడు నా దగ్గరున్నాయి..." అంటూ అతను మంచంకింద వేలితో తడిమాడు నవ్య కళ్ళు చిట్లిస్తూ అతన్నే చూస్తోంది.

తలుపు తెరుచుకొని గోపీ గదిలో ప్రవేశించాడు. ఒక కవర్ని అతనికి అందించాడు.

"వెరీ గుడ్. వెళ్ళు. తలుపు లాక్ చేయొద్దు!" అన్నాడతను. గోపీ నవ్యవైపు నవ్వుతూ చూసి వెళ్ళిపోయాడు.

"వెరీగుడ్! ఎక్సలెంట్!" అతను సంతోషంగా అన్నాడు. అతని చేతిలో కవర్లోంచీ తీసిన ఫోటో వుంది. ఆ ఫోటోని నవ్యవైపు తిప్పాడతను. "ఈసారి ఫోటోలో నువ్వు ఒక్కతెవే లేవు; తోడుగా నేనున్నాను! కన్‌సీల్డు వీడియో కెమెరా చక్కగా పని చేసింది!"

కొత్త ఫోటోని నవ్య ఆదుర్దాతో చూసింది. ఆమె గుండె దడదడ కొట్టుకుంది. ఇవాళ తన గుండె పంజరంలో ఇరుక్కున్న పిట్టలా కొట్టుకులాడేలా పరిస్థితులు కల్పించబడుతున్నాయి. తనకి ఊహాతీతంగా అన్యాయం జరిగింది. జరుగుతోంది....పాడుగాటి గోళ్ళు ఆమె అరచేతిలో కత్తుల్లా గుచ్చుకుంటున్నాయి. కోపంతో, అవమానంతో ఆమె హృదయం మండుతోంది. ఆ మంట ఆమె కళ్ళల్లో ప్రతిఫలిస్తోంది. అతను తననే చూస్తూ, పళ్ళన్నీ చూపుతూ నవ్వుతున్నాడు. దుర్మార్గుడి కోపాన్ని

భరించవచ్చు; దుర్మార్గుడి నవ్వుని భరించడం చాలా కష్ట మనిపించింది ఆ క్షణంలో ఆమెకి.

అతి ప్రయత్నంమీద, తనలోంచీ పొంగుతున్న ఆవే శాన్ని అణగదొక్కుతూ నవ్య మెల్లిగా కదిలింది. పిడి కిలిని వదులు చేసింది. తనిప్పుడు ఏం చేయాలి? తన సున్నిత మైన హృదయం లోపలికంటూ కసిగా, వాడిగా గుచ్చుకు పోయిన గాలాన్ని ఎలా వెలికి తీయాలి? వేలికున్న ఉంగరాన్ని బొటనవేలితో తడుపుకుంది నవ్య పాలో చనగా. ఉంగరం వదులుగా వేలిచుట్టూ తిరిగింది.

నవ్య మంచం దగ్గరగా ఆగింది. చెల్లాయి తన తలలో తురిమిన మల్లెపూలు మంచంమీద, ఎర్రటి దుప్పటిమీద చెల్లా చెదురుగా పడున్నాయి. వెళ్ళగానే మల్లెపూలు యేమయ్యాయని చెల్లి అడుగుతుంది!

అతను ఫోటోని ఆమె వైపే తిప్పి, చిరునవ్వుతో చూస్తున్నాడు. నవ్య నుదురుమీద ఇందాకా చెరిగి పోయిన తిలకం చెమటతో కలిసి, కనుబొమల మధ్య నుండీ ముక్కుమీదుగా జరుగుతోంది. నవ్య తనముందున్న ఫోటోని చూడ్డంలేదు. ఆమె కళ్ళు నిప్పుకణాల్తో నిండిన చిన్న చిన్న సుంద్రటిగరిటెల్లా అతన్నే చూస్తున్నాయి. తటాలున ఆమె కుడిచెయ్యి కదిలింది. మెరుపులా అతని చెంపమీదికి దిగింది. ఫట్ మన్న చప్పుడు గదిలో వ్యాపించింది.

అతను అప్రయత్నంగా మూలిగాడు. అతని ఎడమ చెయ్యి అసంకల్పితంగా బుగ్గని తడిమింది. చేతిని తీసి, వేళ్ళకి అంటిన రక్తాన్ని కంగారుగా చూసుకున్నాడతను. ఉంగరానికి వున్న రాయి అతని బుగ్గమీద తయారుచేసిన చిన్న గాయాన్ని నవ్య తృప్తికరంగా చూసింది. ఆవే

శంతో రొప్పుతున్న నవ్యని అతను నిర్ఘాంతపోతూ చూశాడు. మరుక్షణం అతని నవ్వుతో గది ప్రతిధ్వనించింది.

"యూ స్కౌండ్రల్!" బిగించిన పళ్ళమధ్య నుంచీ నవ్య బుసకొట్టింది.

నవ్వు ఆపేసి, అతను ఆమెని తిన్నగా చూశాడు. అతని కళ్ళు కొద్దిగా ఎరుపెక్కాయి. "ఆల్ రైట్. చెంపదెబ్బ కొట్టి నీ శిక్షను నువ్వే హెచ్చువేత వేసుకున్నావ్! వారానికి మూడురోజులు కారు నీకోసం వస్తుంది. కార్లో వున్న వ్యక్తి నిన్ను ఆహ్వానించడు. కార్ని చూడగానే నువ్వు ఎక్కి కూచోవాలి. ఒకసారి, ఒకేఒకసారి రాకుండాపోతే ఇందాకా ఈ మంచం మీద జరిగిన శృంగార నాటకం క్యాసెట్లు గల్ఫ్ కంట్రీస్ కీ, ఇంకా అక్కణ్నుంచీ స్మగల్ చేయబడి మన దేశానికీ వస్తాయి. మొదటి కాపీ మీ నాన్నకి అంకితం ఇవ్వబడుతుంది! అర్థమైందా?" అతని కంఠం కర్కశంగా వుంది.

"యూ బ్రూట్....! యూ..."

"పోలీసుల్నీ, ప్రయివేట్ డిటెక్టివ్స్‌నీ కలుస్కో లేవు నువ్వు. ఎందుకంటే ఇరవై నాలుగ్గంటలూ నువ్వు నా మైక్రోస్కోప్ కింద వుంటావు! నౌ గెటౌట్!"

## 4

నవ్య తన గదిలో మంచంమీద వెల్లకిలా పడుకుంది. ఆమెలో గింగిరాలు తిరుగుతున్న ఆలోచనలకి ప్రతిరూపంగా సీలింగ్ ఫాన్ గిర్రున తిరుగుతోంది. తను నీడలా, జీవచ్ఛవంలా మారిపోయి అప్పుడే వారం దాటిపోయింది. మూడుసార్లుకాకుండా, నాలుగుసార్లు ఆ రాక్షసుడు

తనని రప్పించుకున్నాడు. గాలానికి తగులుకున్న చేపలా కారు ప్రత్యక్షమైన ప్రతీసారీ తను వాడి దగ్గరకు వెళ్ళింది. తిరిగిరాగానే ప్రతీసారీ తను స్నానం చేస్తోంది. అయినా తను అపరిశుభ్రంగానే వుంది. మనిషి చేతులకి, శుభ్రం చేసే శక్తి వున్న నీళ్ళకి అందనిచోట, తన హృదయంలో తనలో యెక్కడో యేదో శాశ్వత మలినం ఏర్పడింది. కడిగితే పోయే మలినం కాదది!

తను అపరాధం చేయకపోయినా తనకి శిక్ష విధించబడింది. కాదు.... తను అపరాధం చేసింది. తను అందమైన ఆడపిల్లగా పుట్టింది; తను నరరూప రాక్షసులున్న ఈ లోకంలో జన్మించింది! అప్రయత్నంగా నవ్య పిడికిళ్ళు బిగించింది.

తనకి అన్యాయం జరిగింది. తను తన అమూల్యమైన స్వచ్ఛమైన సంపదని పోగొట్టుకుంది. తనకి అన్యాయం చేసి, తన సంపదని దోచుకున్న వ్యక్తికి శిక్ష లేదా? కోర్టుంది. అయితే, తను నగ్నంగా నడివీధిలోకి నడవాలి. కోర్టులో నుంచోవాలి. 'సంస్కారం ముసుగు' లేని 'కోర్టు భాష'లో జరిగిందంతా విన్నవించుకోవాలి. ఖరీదైన డిఫెన్స్ లాయర్ క్రాస్ ఎగ్జామినేషన్‌ని ఎదుర్కోవాలి. బూతు అనిపించకుండా అతను అడిగే బూతు ప్రశ్నలకి బూతు సమాధానాలు చెప్పాలి. గుడ్డలు విప్పుతున్నట్టే, నోరు విప్పి తను కోర్టులో మాట్లాడగలదు. అయినా వాడికి శిక్ష విధించబడుతుందన్న గ్యారెంటీ లేదు!

హృదయాన్ని చలిచీమల్లా పట్టుతున్న ఆలోచనల్ని తరిమివేయడానికి నిస్సహాయంగా ప్రయత్నిస్తూ నవ్య మంచంమీద అటూ ఇటూ దొర్లింది. తనలో ప్రవేశించిన

ఏదో మార్పుని తల్లీ, తండ్రీ, చెల్లీ గమనించినట్టున్నారు. ఎన్నిసార్లో ప్రశ్నించారు. ఆరోగ్యం బాగోలేకపోతే డాక్టర్ దగ్గరికెళ్దామన్నారు. అదీ, ఇదీ చెప్పి తను తప్పించుకుంది. తనలో మార్పుని పసిగట్టిన తన వాళ్ళు త్వరలో తనలో లోపించినదాన్ని కనిపెట్టవచ్చు!

నవ్య తటాలున మంచంమీద కూచుంది. పొడుగాటి ఆమె జుట్టుని ఫాన్ గాలి చిందర వందర చేసింది. జుట్టు నల్లటి తెరలా ఆమె మొహాన్ని కప్పేసింది. నవ్య కదల్లేదు. విగ్రహంలా కూచుండిపోయింది.

తనకి అన్యాయం చేసిన వ్యక్తిని తను శిక్షించాలి! తనకి అన్యాయం జరిగిన విషయం లోకానికి తెలీనట్టే తను వాడికి శిక్ష విధించిన విషయం కూడా లోకానికి తెలీకూడదు!

నవ్య బరువుగా నిట్టూర్చింది. ఎలా శిక్షించాలి? ఎలా శిక్షించాలి? ఎలా? ఆలోచనల గోళ్ళు ఆమె మెదడుని రక్కుతున్నాయి సమాధానంకోసం.

తటాలున నవ్య మెదడులో యేదో మెరిసింది. నవ్య మొహాన్ని కప్పిన వెంట్రుకల్ని తొలగించింది. కిందికి దిగి చీకటి గదిలో పచార్లు ప్రారంభించింది. ఆమె మెదడులో యేదో ప్లాను విత్తనంలా మొలకెత్తి, మొక్కగా, చెట్టుగా ఎదుగుతోంది.

## 5

మరో వారంరోజులు గడిచాయి. నవ్య చాలా విషయాలు కనుక్కుంది. అతనికి సంఘంలో మంచి పలుకుబడి వుంది. సుధీర్ బాట్లింగ్ కంపెనీకి అతను మేనేజింగ్ డైరెక్టర్. సిటీలో అతనికి నాలుగైదు బంగళాలున్నాయి. రెండు కార్లున్నాయి. తరచుగా అతన్ని

కల్సుకునేవన్నీ తను రోజూ పేపర్లో చూసే మొహాలే. తను తీసుకెళ్ళబడుతున్న బంగళాని ఏదో వ్యాపారం కోసం అతను అద్దెకు తీసుకున్నాడు. లక్షాధికారి అయిన విజయానంద్ నాలుగేళ్ళ క్రితం తనతో బాటు కాలేజీకి వచ్చాడంటే సత్యకి నమ్మశక్యం కాలేదు.

మామూలు పరిస్థితుల్లో తను విజయానంద్‌ని ఏమీ చేయలేదు. అతనికి ఏదేనా అవుతే పెద్ద పెద్ద వాళ్లంతా గగ్గోలెత్తిపోతారు. వెంటనే కాకపోయినా, అతనితో పరిచయమున్న వాళ్లందర్నీ ప్రశ్నిస్తూ, పోలీసులు తననీ కలుసుకుంటారు. మనిషి బతికున్నప్పుడు మరుగున వున్న విషయాలన్నీ అతను చనిపోయాక మెల్లి మెల్లిగా బైట పడతాయి. ఏదో ఒక ఆధారంతో పోలీసులు తనదాకా వచ్చేస్తారు!

ఏ ఆనవాళ్ళూ వదలకుండా తను అతన్ని అంతం చేయాలి. వేలిముద్రలు వదలకుండా జాగ్రత్తపడాలి. ఆ రోజు, ఆ సమయంలో తను మరొకచోట వున్నట్టు నిర్భేద్యమైన ఎలిబీ వుండాలి. సాధ్యమైనంతవరకూ తన ఉనికి పోలీసులకి తెలీకూడదు... అనుకున్న పనిని అనుకున్న విధంగా, గ్యారంటీగా ముగించే ఆయుధం తనకి అత్యవసరంగా కావాలి....అవును....తనకి ఆయుధం కావాలి. శక్తివంతమైన ఆయుధం కోసం తను అన్వేషించాలి....

ఆలోచిస్తున్న సత్య కళ్ళు మెరిశాయి. ఐశ్వర్యంతో తులతూగుతున్న విజయానంద్ దగ్గర రివాల్వర్ లేకుండా వుండదు! ఈ రోజు....రివాల్వర్ వుందో లేదో, వుంటే ఎక్కడుందో కనిపెట్టాలి....పాయింట్ బ్లాంక్‌లో ట్రిగ్గర్ నొక్కి, అతని రివాల్వర్ని అతని వేళ్ల మధ్య

యిరికించాలి.... నిరుపేదలకన్నా ఈ లోకంలో డబ్బు అధికంగా వున్నవాళ్ళకే ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు అధికంగా వుంటాయని తనెక్కడో చదివింది!....

* * *

ఆదివారం. పేపరు చదువుతూ నవ్య ఆలోచనలో పడింది. అనుకున్నది సాధించేదాకా ఆలోచనలు తనని వదలవు! రివాల్వర్ గురించి నిర్ణయం తీసుకున్నాక తను నాలుగుసార్లు బలిపీఠం దగ్గరకి తీసుకెళ్ళబడింది. ఎర్రటి దుప్పటి కప్పిన ఆ ఫోమ్ బెడ్ తనపాలిటి రక్తంతో తడిసిన బలిపీఠమే!

నాలుగు రోజుల్లో మూడుసార్లు తనని గదిలో వొంటరిగా కాసేపు వదిలాడతను. మూడుసార్లూ తను జాగ్రత్తగా అన్వేషించింది. తన జల్సాలకోసం రిజర్వ్ చేసి వుంచుకున్న ఈ శోభనం గదిలో విజయానంద్ రివాల్వర్ దాచుకోలేదు!

తన ప్లాన్ కి మొదట్లోనే ఎదురుదెబ్బ తగిలింది! ఇప్పుడు తనేం చేయాలి?

ఆలోచిస్తూ నవ్య పేపర్ని పక్కన పడేయబోతూ ఆగింది. చిన్న బాక్స్ ఐటమ్ ఆమె దృష్టిని ఆకర్షించింది. ఆ వార్త వెంట నవ్య చూపులు అప్రయత్నంగా పరుగు పెట్టాయి. ఒకప్పటి ఫిలిం హీరో రామ్‌కుమార్ యింట్లో గతరాత్రి దొంగలు పడ్డారు. ఇంట్లో ఒంటరిగా వున్న రామ్‌కుమార్ రివాల్వర్ పేల్చాడు. ఇద్దరు దొంగలు పారిపోయారు. రివాల్వర్ తూటా ఒకడి కాలిలో దూరివుండాలని రామ్‌కుమార్ అన్నాడు. గుమ్మం ముందు రక్తం బొట్లున్నాయి. ఒకడు కుంటుతూ

పరుగెత్తడం తను మానేశాడు. పోలీసులు రివాల్వర్ తూటా మూలంగా గాయం అయిన వ్యక్తికోసం వెతుకుతున్నారు....నవ్య ఆ వార్తని మరోసారి చదివింది.

రామ్‌కుమార్ సినిమాల నుంచి రిటైరయ్యాక, ఊరికి దూరంగా ఉన్న సొంత ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. ఒంటరిగా వున్న రామ్‌కుమార్ రివాల్వర్ లైసెన్స్ సంపాయించుకున్నాడు....

ఉద్రేకంతో నవ్య గుండె టకటక కొట్టుకుంది. రామ్‌కుమార్ బంగళాలో ఒంటరిగా ఉన్నాడు. అతనిదగ్గర రివాల్వర్ ఉంది....

నవ్య ఉలిక్కిపడి ఆలోచనల్లోంచి తేరుకొంది. తన భుజమ్మీద బరువుగా పడిన అతని చేతిని అసహ్యంగా చూసింది. మెల్లిగా ఆమె తల పైకి లేచింది.

అతని దవడలు నిర్విరామంగా కదులుతున్నాయి. జర్దా వాసన ఆమె కడుపులో కలికింది. ఆకుపచ్చ రంగు చైనా సిల్కు జుబ్బా తప్ప అతని ఒంటిమీద గుడ్డలేవు.

“సారీ ఫర్ ది డిలే మై పెట్!” అన్నాడతను నవ్వుతూ.

“టేక్ యువర్ టైమ్ బ్రూట్!” నవ్య పళ్ళు కొరుక్కుంటూ అంది. అతను పకపక నవ్వాడు.

“ఆఫ్‌కోర్స్ ఐ విల్ టేక్ మై టైమ్ విత్ యూ, హనీ! నీ కోపం నా మీద కోక్‌లా పని చేస్తుంది! ప్రతీసారీ నువ్వు నా మీద తిరగబడుతూ సరెండరవుతావు. ఐ లైకిట్. నీకు తెలుసో తెలీదో...రెసిస్టెన్స్ లేకపోతే సెక్స్‌లో మజా లేదు!”

నవ్య అతన్ని హీనంగా చూసింది. శాడిస్టు బాస్టర్డ్!

ఆమె రెండో భుజంమీద అతని రెండో చెయ్యి పాము పడగలా వాలింది. అతని రెండు చేతుల వొత్తిడీ ఒకే సారి యెక్కువైంది. నవ్య మంచం మీద వెల్లకిలా పడింది.

స్వార్థంతో కలుషితమైన కోరిక అతని కళ్లల్లో మంటలా మండుతోంది. రెప్ప వేయకుండా ఆమె అతని కళ్ళనే చూస్తోంది. 'రెసిస్టెన్స్ లేకపోతే సెక్స్‌లో మజా లేదు! ఐ లైకిట్!' నవ్య కసిగా అతన్ని చూస్తోంది.

అతను కదిలాడు. అతని నీడ నల్లటి తెరలా, చంద మామను కప్పేస్తున్న రాహువు నీడలా ఆమెని కప్పే సింది. ఏ మాత్రం రెసిస్టు చేయకుండా, ప్రాణంలేని రబ్బరుబొమ్మలా నవ్య అతనికి లొంగిపోయింది....

## 6

రాత్రి పదిగంటలు కావస్తోంది. నవ్య ముందుకి వొంగి డ్రైవర్ భుజమ్మీద తట్టింది. టాక్సీ రోడ్డువారగా ఆగింది. మీటరు గురించి పట్టించుకోకుండా టాక్సీ అతనికి పదిరూపాయల నోటు అందించి, నవ్య కిందికి దిగింది. వర్షం కుండపోతగా కురుస్తోంది.

"ఇంటిదాకా వస్తాను. వర్షం. మీరు ఎక్స్ట్రా యివ్వక్కర్లేదు లెండి!" టాక్సీ డ్రయివర్ అన్నాడు.

"నో థాంక్స్! మా ఇల్లుందే సందమ్మట కారు వెళ్ళదు!" అంది నవ్య. అతని మాటకోసం యెదురు చూడకుండా వర్షంలో చకచకా నడవసాగింది. సందుల లోకి తిరగకుండా రోడ్డమ్మట తిన్నగా వెళ్తున్న ఆమెని అర్థంకానట్టు చూస్తూ భుజాలు యెగరేసి టాక్సీడ్రైవర్ కదిలాడు.

ధారాపాతంగా కురుస్తోన్న వర్షంలో చీకూచింతా లేకుండా నడుస్తోంది నవ్య. ఉరుములతో వాతావరణం గందరగోళంగా వుంది. సాధారణంగా గాలివానంటే తనకు చచ్చేంత భయం. కానీ తనలో ఇప్పుడు పిసరంత భయం కూడా లేదు. అర్ధరాత్రి తుఫానులో, చీకటిలో తను నిర్భయంగా నడిచి యెక్కడికో వెళుతోంది. కష్టం మనిషికి ధైర్యాన్నీ, తెగింపుని యిస్తుంది! నవ్య నవ్వుకుంది. ఏదో కారు ఆమె పక్కగా దూసుకెళ్ళింది. బెర్లు ఎగజిమ్మిన నీళ్ళు ఆమెని తల నుండీ కాళ్ళదాకా అభిషేకించాయి.

టాక్సీలో వెచ్చగా కూచుని తను తిన్నగా 'అక్కడికే' వెళ్ళి పోర్టికోలో దిగివుండొచ్చు. కానీ తాను ముద్ద ముద్దగా తడవాలి. అందుకే వర్షం కురుస్తూన్న ఈ రాత్రిని ఎంచుకుంది తను.

నవ్య సావధానంగా నడవసాగింది. రెండుకుందల గజాల దూరంలో రోడ్డుకి కొంచెం దూరంలో వున్న బిల్డింగ్ నీడలా అవుపిస్తోంది. గొంతుక్కూచున్న రాకాసి ఒంటి కంటిలా ఒక కిటికీలోంచి వెలుతురు కనిపిస్తోంది. జడను వదులు చేసి, పొడుగాటి వెంట్రుకల్ని చిందరవందర చేసుకుని నవ్య రోడ్డుమీంచి బిల్డింగ్ వైపు తిరిగింది. గేటు తోసుకుని కాంపౌండులో ప్రవేశించింది.

పూర్తిగా తడిసిపోయిన దుస్తులు ఆమె చర్మాన్ని చల్లగా అంటిపెట్టుకున్నాయి. లోపల్నుంచి అలలు అలలుగా పుట్టుకొస్తున్న వణుకుని నిగ్రహించుకుంటూ నవ్య వరండా మెట్లెక్కింది.

చీకటికి అలవాటుపడ్డ ఆమె కళ్ళకి గోడమీదున్న బటన్ స్పష్టంగా అవుపిస్తోంది. సంకోచించకుండా నవ్య

కాలింగ్ బెల్ బటన్ని వేలితో అదిమిపెట్టి, అలాగే వుండిపోయింది.

రెండు నిమిషాల్లో చటుక్కున వరండాలో లైటు వెలిగింది. కిటికీ తెరిచిన చప్పుడు. నవ్య కుడివేపున్న కిటికీ దగ్గరగా నడిచింది. లోపల నిలుచున్న నలభై యేళ్ళ వ్యక్తి కళ్ళద్దాలగుండా ప్రశ్నార్థకంగా చూశాడు.

"ప్లీస్....తలుపు తెరవండి...." నవ్య కంఠం వణికింది. ఆ వ్యక్తి అర్థంకానట్టు చూశాడు. ఏదో అడగబోయి మానుకుని పక్కకి కదిలాడు. నవ్య తలుపు ముందుకి కదిలింది. తలుపు తెరుచుకుంది. చారల పైజామా చారల జుబ్బాలో వున్న అతను ఆమెని ఎగాదిగా చూశాడు.

"ఎవరు కావాలి?...." అతని కంఠం బొంగురుగా వుంది.

"మీరే....మిమ్మల్ని కల్సుకోడానికి రాజమండ్రినుంచీ వచ్చాను. హోటల్నుంచీ వస్తూంటే వర్షం పట్టుకుంది.... సారీ...." నవ్య నవ్వే ప్రయత్నం చేస్తూ అంది.

"ఇంట్లో....యెవరూ లేరు.... నే నొక్కణ్ణే....ఐ మీన్ ఆడవాళ్ళెవరూ లేరు...." అన్నాడతను సందేహిస్తూ.

"నాకు తెలుసు మిస్టర్ రామ్‌కుమార్!" నవ్య నవ్వింది.

ఆమె జుట్టునుంచీ, దుస్తుల్నుంచీ జారుతున్న నీటినీ, ఆమె కాళ్ల చుట్టూ మొజాయిక్ మీద తయారైన చిన్న మడుగునీ రామ్‌కుమార్ ఎగాదిగా చూశాడు. మెల్లిగా పక్కకి జరిగాడు. నవ్య లోపలికి దూరింది. తలుపు మూసి

గొళ్ళెం పెట్టేసింది. వరండా లైటు తీసేసి అతను ఆమెని ఆశ్చర్యంగా చూశాడు.

ఫ్లోరసెంట్ లైట్ కాంతిలో తనని చూస్తున్న అతని కళ్ళు బెదురుతున్నాయని నవ్య గ్రహించింది. గులాబీ రంగు పల్చటి చీరనీ, బ్రాసియర్ లేకుండా అదే రంగు జాకెట్టుని సెలెక్టు చేసి ధరించిన తన ముందు చూపుని ఆమె మెచ్చుకోకుండా వుండలేకపోయింది

తన వేళ్ళ మధ్య పొగ చిమ్ముతున్న కరోనాని పూర్తిగా మరచిపోయి కళ్ళద్దాలగుండా ఆమెనే చూస్తున్నాడతను. గతంలో అందాల హీరోయిన్‌తో వర్షంలో డ్రీమ్‌సీక్వెన్స్‌లో నటించిన సంఘటన అతనికి గుర్తొస్తోంది.

నవ్య పల్చటి పైటని తీసి, ముందుకి వొంగి పిండ సాగింది. పల్చటి మంచు తెర వెనుకనుంచీ అవుపిస్తోన్న ఆమె శరీరాన్ని చూస్తూ అప్రయత్నంగా నాలుకతో పెదాల్ని తడుపుకున్నాడతను.

“మిస్టర్ రామ్‌కుమార్, క్షమించాలి. ఇలాంటి సమయంలో డిస్టర్బ్ చేశాను....”

“ఇట్సాల్ రైట్....ఏం కావాలి?”

“సినిమాల్లో నటించాలని చాలా కాలంగా తపస్సు చేస్తున్నాను. మిమ్మల్ని హీరోగా పాతిక హిట్ మూవీస్ తీసిన కామసుందరంగారు క్రొత్త తారల్తో ఒక పిక్చర్ అనౌన్స్ చేశారు. మీ మాటంటే అతనికి వేదవాక్యం అని ఎవరో చెప్పారు. నా పేరుని రికమెండ్ చేయాలి.. ప్లీజ్ ...” నవ్య అని, ఉలిపిరి పైటని రిబ్బన్‌లా భుజంమీదుగా పడేసుకుంది.

రామ్‌కుమార్ పెదవులు కదిలాయి. అతని కళ్ళల్లో

ఆశ్చర్యం ప్రత్యక్షమైంది. కామసుందరం తనకి 'అమ్మకం విలువ' వున్న రోజుల్లో తనని వాడుకున్నాడనీ, తరవాత అర్రుకడిగిన ఎద్దుని వొదిలేసినట్టు వదిలేసి కరాటే పేరుతో తప్పించుకుంటులూ, ప్రేమదాస్యం పేరుతో పిల్లి మొగ్గలు వేసే కొత్త హీరోల్ని ఎన్నుకున్నాడనీ, తన మాటకి అతనిదగ్గర చిల్లిగానీ అంత విలువకూడా లేదనీ ఆమెకి చెప్పాలనిపించిం దతనికి.

తన రక్తం వేగాన్ని క్రమంగా పెంచుతున్న ఆమె శరీరం అతన్ని నోరు తెరవకుండా ఆపింది. తను కాదంటే ఆమె మరో చవటాయిని కల్సుకుంటుంది. తెరమీదికి ఎక్కించకపోయినా ఆమెని వాగ్దానాల మెట్లమీదుగా మంచం ఎక్కించేస్తాడు వాడు! తనలో నవ్వుకుంటూ రామ్‌కుమార్ కదిలాడు.

"ఆ గదిలోకి వెళ్దాం. టవల్సున్నాయి...." అన్నాడతను నీళ్ళు వోడుతున్న ఆమెని చూస్తూ. నవ్య చిరునవ్వుతో అతన్ని వెంబడించింది. పెద్దగది మధ్యలో కింగ్ సైజ్ బెడ్, ఏకాకిలా అవుపిస్తోంది. మంచం దగ్గరగా టీపాయ్. టీపాయ్‌మీద నెపోలియన్ బ్రాందీ సీసా. సుగంధాల ద్రవం వున్న లోటా. చిన్న ప్లేట్లో జీడిపప్పు.

రామ్‌కుమార్ ఆమెకి టర్కిష్ టవల్ అందించాడు. కిందికి వొంగి, లోటాని అందుకున్నాడు. ఆమెవైపు నవ్వుతూ చూశాడు.

"చలిగా వుంటే నేను బ్రాందీ కొద్దిగా తీసుకుంటాను...." అన్నాడతను.

"ఎంజాయ్ యువర్ సెల్ఫ్!" నవ్య ఉషారుగా అంది.

"ఆ కుర్చీలో కూచో. ఇప్పుడే వస్తా...." అంటూ
అతను గదిలోంచీ యివతలికి వెళ్ళిపోయాడు. సవ్య కర్ర
కుర్చీలో కూచుని టర్కిష్‌టవల్లో జుట్టుని తుడుచుకుంది.
రామ్‌కుమార్ ఇంకా రాలేదు. ఏం చేస్తున్నాడు? ఆలో
చిస్తూ ఆమె టవల్ని భుజంమీద పడేసుకుంది. టీపాయ్
మీదున్న యేదో ఇంగ్లీషు పత్రికలోంచీ రామ్‌కుమార్
సీరియస్‌గా చూస్తోన్నాడు. సవ్య ఆ పత్రికని అందు
కుంది. రామ్‌కుమార్ ఫోటోకింద వున్న విషయాన్ని
ఆత్రుతతో చదవసాగింది....

రెండు పేరాల్ని చదవడం పూర్తిచేసేసరికి ఆమె
గుండె దడదడ కొట్టుకొంది. సవ్య మరోసారి ప్రింటెడ్
అక్షరాలమీద తన చూపుల్ని పరుగెత్తించింది. ఒక్క
సారిగా ఆమె శరీరం ఇంకా చల్లబడినట్లనిపించింది. మరు
క్షణం ఆమెలో రక్తం ఉద్రేకంతో ఉరకలెత్తసాగింది.
ఆశ్చర్యంతో ఆమె కళ్ళు గిన్నెల్లా అయ్యాయి.

తను చదివింది నిజం అయితే రామ్‌కుమార్ ఇక్కడ
ఉండటానికి లేదు; మరెక్కడో వుండాలి! పత్రికని
టీపాయ్‌మీద పడేసి సవ్య కుర్చీలో వెనక్కి వాలింది.
ఏదో ప్లానుతో తను వర్షంలో తడుస్తూ యిక్కడికి
వచ్చింది. ఆ ప్లానూ బెడిసికొట్టేలా వుంది! ఆలోచిస్తూ
ఆమె కళ్ళు మూసుకుంది. గుండె ఇంకా దడదడ లాడు
తూనే వుంది. తటాలున ఆమెలో ఏదో మెరుపులా మెరి
సింది. ఉద్రేకంతో కళ్ళు తెరిచిందామె. అనుకోకుండా
తన ప్లాను మలుపు తిరుగుతోంది. సవ్య బుర్ర శరవేగంతో
ఆలోచిస్తోంది. తను అట్టే శ్రమపడే అవసరం లేకుం
డానే ప్రతీకారం తీర్చుకోగలదు! రామ్‌కుమార్ తనకి
ఉపయోగిస్తాడు. రామ్‌కుమార్ని కత్తిలా ఉపయోగించు

పని తను విజయానంద్ కి తగిన విధంగా, శిక్ష విధించగలదు. తనకోసం రామ్‌కుమార్ ఆ పని చేస్తాడు!

చిన్న చప్పుడు విని ఆమె ఉలిక్కిపడింది. రామ్‌కుమార్ ఆమె దగ్గరగా నిలబడ్డాడు. అతని చేతిలోని కప్పులోంచీ ఆవిర్లు పైకి లేస్తున్నాయి.

“హాట్ కాఫీ!” అన్నాడతను నవ్వుతూ. కప్పు అందుకుని కళ్లతో థాంక్స్ చెప్పింది నవ్య. ఆమె భుజం మీంచీ తడి టవల్ని చొరవగా తీసి కింద పడేశాడతను. ఆమె యెదురుగా మరో కుర్చీలో కూచున్నాడు. కళ్ళద్దాల్ని తీసి, తుడిచి తగిల్చించి నూతనోత్సాహంతో ఆమెని చూడసాగేడు.

కాఫీ తాగడం ముగించి తలెత్తి అతన్ని నవ్వుతూ చూసింది. రామ్‌కుమార్ తటాలున చుట్టముట్టించడంలో మునిగిపోయాడు. చూపుల్ని తనమీంచి దూరంగా లాగడానికి అతను యమప్రయత్నం చేస్తున్నాడని ఆమె గమనించింది.

“వేడి కాఫీ తాగాక, వేడి వేడిగా స్నానం చేయాలనిపిస్తోంది!” నవ్వుతూ అంది. స్నానం చేసేంత సేపూ తను ఆలోచించుకోవాలి. అనుకోకుండా కొత్తరూపం ధరించిన తన మాస్టర్ ప్లాన్ గురించి తను వేగంగా, జాగ్రత్తగా ఆలోచించాలి!

“ష్యూర్. బాత్‌రూమ్‌లో హాట్ వాటరుంది. కమాన్!” అంటూ రామ్‌కుమార్ లేచాడు. బీరువాలోంచీ రెండు టర్కిష్ తువ్వాళ్ళు తీసుకొని అతడు కదిలాడు.

కాసేపట్లో బాత్‌రూం డోర్‌ని లోపలికి తోసి ఆమె

వైపు నవ్వుతూ చూశాడతను. టవల్స్‌ని ఆమెవైపు చాచాడు. "అయాం సారీ....నీకు ఉపయోగించే పొడి గుడ్డలు నా ఇంట్లో లేవు ... నా భార్య పోయాక నేను బ్రహ్మచారిలా బతుకుతున్నాను...."

"ఫర్వాలేదు...." అంటూ నవ్య టవల్సు అందుకుంది. తనకి పనికొచ్చే దుస్తులు ఉన్నాకూడా తనకి ఇవ్వడని ఆమెకి ఎందుకో అనిపించింది. అతను ఎలా ప్రవర్తించాలని తను అనుకొందో అలాగే ప్రవర్తిస్తున్నాడతను! తనలో నవ్వుకుంటూ నవ్య బాత్‌రూంలోకి దూరింది. తలుపు మూసింది.

తడిసిన చీరని విప్పి, పిండి గోడకి వున్న పైప్ మీద ఆరేసింది. షవర్ కింద నిలబడింది. ఆమె చెయ్యి కదిలి హాట్ వాటర్ని రిలీజ్ చేసింది. సూదుల్లా వేడినీళ్ళు ఆమెని గుచ్చడం ప్రారంభించాయి. రామ్‌కుమార్‌ని తలుచుకుంటూ నీళ్ళకీ తనకీ మధ్య పల్చటి పొరలా వున్న గుడ్డల్ని తొలగించింది. ఆడది, ఒంటరి ఆడది, స్నానం చేస్తూంటే మగాడు దొంగచాటుగా చూడ్డానికి ప్రయత్నిస్తాడు. రామ్‌కుమార్ కూడా ఇంకా మగాడే! అతని చూపులు ఆ సంగతిని తనకి తెలియజెప్పాయి....

కొత్త ప్లాను గురించి తీవ్రంగా ఆలోచిస్తూ నవ్య రామ్‌కుమార్‌నీ, వేడినీటిని మరిచిపోయింది....

* * *

వెడల్పాటి టర్కిష్ టవల్ని ఛాతీపైనుంచీ మోకాళ్ళదాకా చుట్టుకొని తన గదిలోకి అడుగుపెట్టిన నవ్యని రామ్‌కుమార్ ఆశ్చర్యంగా చూశాడు. మంచులో స్నానం చేసిన గులాబీ కన్యలా వుందామె.

"పక్క గదిలో....మంచం వుంది...." అన్నాడతను

మెల్లిగా. పక్కగదీ, ఆ గదిలో ఒక మంచం వున్నందుకు జీవితంలో మొట్టమొదటిసారిగా విచారిస్తున్నట్టుంది అతని వాలకం. నవ్య తనలో నవ్వుకొంది.

రెండు చేతుల్నీ పైకెత్తి జలపాతంలా కిందికి వేళ్ళాడుతున్న జుట్టుని ఒకసారి పైకెత్తి వదిలింది. రామ్‌కుమార్ ఉక్కిరిబిక్కిరవుతూ చూశాడు.

"మీతో మాట్లాడాలి. ఇందాకా చెప్పిన విషయంలో మీ సహాయం ...."

"అఫ్‌కోర్స్.... రేపు...." రామ్‌కుమార్ తడబడ్డాడు. అతను ఎందుకు తడబడుతున్నాడో నవ్యకి తెలుసు. ఆమె అతని దగ్గరగా కదిలింది. మంచంమీద కూచున్న రామ్‌కుమార్ తలెత్తి పొద్దుతిరుగుడు పువ్వులా వున్న ఆమె మొహంలోకి ఆదోలా చూశాడు.

"ఆ విషయం ఇప్పుడే, ఇక్కడే మాట్లాడాలి. అలాంటి విషయాలు మాట్లాడ్డానికి మంచాన్ని మించిన వేదిక లేదు!" అంది నవ్య నవ్వుతూ.

రామ్‌కుమార్ కళ్ళు క్షణకాలం మతాబుల్లా వెలిగాయి. కళ్ళల్లో వెలుగుతున్న కోరికని మరేదో అజ్ఞాత భావం తుడిచివేయడానికి ప్రయత్నిస్తోంది. నవ్య అతని కళ్ళల్లోకి చిలిపిగా చూసింది. ఆమె చెయ్యి కదిలింది. టర్కీష్‌టవల్ తటాలున కిందికి జారింది.

రామ్‌కుమార్ హిప్నటైజ్ చేయబడినవాడిలా చూశాడు. అతని కళ్ళల్లోని కోరికని యేదో కంగారు తరిమేసింది ఆరిపోతున్న అతని పెదవులు కదిలాయి. అతనేం చెప్పదలచుకున్నాడో నవ్యకి తెలుసు. ఆమె మంచంమీదికి వాలింది.

"ప్లీ....జ్...." రామ్‌కుమార్ కంఠం బొంగురుగా

బలహీనంగా ధ్వనించింది. సత్య అరచేత్తో అతని నోటిని మూసింది.

* * *

సత్య కళ్ళు తెరిచి, వొళ్ళు విరుచుకుంది. శరీరంకింద సర్దుకుంటున్న మెత్తటి పరుపు రాత్రి తను చేసిన అడ్వెంచర్ని గుర్తుకు తెచ్చింది. తన తెగింపుకి ఆశ్చర్యపోకుండా వుండడం అసాధ్యమనిపిస్తోందామెకి. తను దిగజారిపోయిందా? వేశ్యగా మారిపోయిందా? తనలోని పగ, ప్రతీకార వాంఛ తనని కిందికి లాగేశాయా? ఉన్నపై అంతస్థునుంచీ ఒక అంతస్థు కిందికి దిగిన వ్యక్తి, మరికొన్ని అంతస్థులు దిగేస్తే పోయేదేం లేదు!

తనలో యేదో 'ఆరోజే' లోపించింది. మరోసారి లోపించడానికి యేమీ లేదు! తను చేయాలనుకున్న దానికీ, రాత్రి చేసిందానికీ, చేయబోయే దానికీ ఫలితం ఒక్కటే! ఫలితం ఒక్కటే అయినప్పుడు ప్రయత్నాల్లో తేడాలున్నా ఫరవాలేదు....ఆలోచిస్తూ సత్య గోడగడియారాన్ని చూసింది. పది దాటింది. ఆఫీసూ, సక్లేచా గుర్తు వచ్చారామెకి.

మంచం పక్కనే వున్న టెలిఫోన్ రిసీవర్ని అందుకుని సక్లేచా నంబరు తిప్పింది. అతను పలగ్గానే ఇవాళ శలవు కావాలంది. అతనడిగిన ఏదో ప్రశ్నకి నవ్వుతూ సమాధానం చెప్పి, రిసీవర్ని పడేసింది.

ఇవాళ తనకోసం కారు రాదు. ఇవాళ కూడా తను యిక్కడే వుండొచ్చు. ఇక్కడే వుండి తన ప్లాన్కి ఫైనల్ ఫినిషింగ్ ఇవ్వడం మంచిది. దేన్నీ తను ఛాన్సుకి వదలకూడదు!

కాఫీ కప్పుతో లోపలికి వస్తున్న రామ్కుమార్ని చిరు

నవ్వుతూ చూస్తూ, ఊలెన్ రగ్గుని గడ్డంకింద అదిమిపట్టి నవ్య మంచంమీద కూచుంది. అతని చేతిలోంచి కప్పు అందుకుంది.

"నీ పేరు చెప్పలేదు...." ఆమె దగ్గరగా నిలబడి అన్నాడు రామ్‌కుమార్.

"దుర్గ. అయినా సినిమాల్లో అసలు పేరు పనికి రాదు గా!" నవ్య నవ్వుతూ అంది.

రామ్‌కుమార్ అదోలా నవ్వాడు. "దుర్గా....నువ్వు సినిమా ఊబిలోకి దిగడం నా కిష్టంలేదు....నా దగ్గరే వుండిపో...."

"అయామ్ సారీ....అది నా జీవితాశయం!"

"నా దగ్గర అట్టే డబ్బులేకపోయినా, ఎంతో కొంత వుంది. ఈ ఇల్లు నాదే....ఉన్నదంతా నీకే వదిలేస్తాను" రామ్‌కుమార్ కంఠం జాలిగా ధ్వనించింది. "ముందు ముందు నీకు పైకం అవసరమవుతుంది...."

నవ్య ఆశ్చర్యంతో అతన్ని చూసింది. అతని నుదురు మీద చెమటలు కమ్ముకున్నాయి.

"థాంక్స్....మీరు చాలా త్వరగా నిర్ణయం తీసుకుంటారు! నేను....ఆలోచించాలి....ఇవాళ ఇక్కడే వుంటాను....ఆలోచిస్తాను" నవ్య నవ్వుతూ అంది.

రామ్‌కుమార్ నిట్టూర్చాడు. "దుర్గా .... టిఫిన్ రెడీగా వుంది. స్నానం చెయ్..."

"ఊహు....ఇంకా కాసేపు ఇలాగే పడుకుంటాను.."

నవ్య అతన్ని చిలిపిగా చూస్తూ మంచంమీద వాలింది. అయస్కాంతం దగ్గరగా జారే లోహం ముక్కలా రామ్‌కుమార్ మంచంమీదికి చేరాడు.

గంట తర్వాత నవ్య మేలుకుంది. గదిలో అతను

లేదు. నవ్య మెల్లిగా లేచి, టర్కీటవల్ని చుట్టుకుంది. చప్పుడు కాకుండా తలుపు దగ్గరగా నడిచి, తలుపు తెరిచి, తొంగి చూసింది. హాల్లో అతను లేదు. తలుపు మూసి బీరువా దగ్గరగా నడిచింది. బీరువాకి అతను తాళం వేయనందుకు సంతోషిస్తూ తెరిచింది. ఇస్త్రీ గుడ్డలు నీట్‌గా పేర్చబడ్డాయి. మూడు దొంతర్లని పైకెత్తి చూసింది. వాటికింద ఏమీ లేదు. బీరువాలోని మూడు అరల్నీ చకచకా వెతికింది. గోడవారగా వున్న టేబుల్ సొరుగు లాగింది. రెండో అర తెరిచాక, ఆమె కళ్ళు మెరిశాయి. చిన్న నాప్‌కిన్ కిందినుంచీ రివాల్వర్ పిడి కొద్దిగా అవుపిస్తోంది. ఒకసారి మూసిన తలుపువైపు చూసి, రివాల్వర్ని అందుకుంది. రివాల్వర్ బరువుగా వుంది. లోడ్ చేయబడిన రివాల్వర్ ఇంత బరువుంటుందేమో తనకి తెలీదు.

రివాల్వర్ని యథాప్రకారం పెట్టేసి, మంచం దగ్గరగా నడిచింది నవ్య. విజయానంద్ బలికి ముహూర్తం పెట్టేక, అంతా పకడ్బందీగా ప్లాన్ చేసుకున్నాక, తను మళ్ళీ ఇక్కడికి వస్తుంది. రివాల్వర్ని తీసుకెళ్తుంది. పని ముగించి, రామ్‌కుమార్ ఆయుధాన్ని గప్‌చిప్‌గా తెచ్చి పెట్టేస్తుంది. ఇదంతా జరగడానికి కనీసం పదిరోజులు ఆగాలి తను....పదిరోజులు.

ఆలోచిస్తూ, తృప్తికరంగా నవ్వుకుంటూ నవ్య గదిలోంచీ బాత్‌రూమ్ వేపు దారితీసింది.

## 7

పర్సులో వున్న రివాల్వర్ని ఒకసారి వేళ్ళతో తడివి చూసుకుని నవ్య గేటు దాటి కాంపౌండులో ప్రవేశించింది. వరండాలో ఆమెకి యెదురుగా వచ్చిన లీఫ్ట్

బాయ్ ఆశ్చర్యంగా చూశాడు. తను ఇవాళ రావాల్సిన అవసరం లేదని అతనికి కూడా తెలిసినట్టుంది! నవ్య నవ్వుకుంటూ కదిలింది. అతను ఆదరాబాదరా లిఫ్ట్ వైపు నడిచాడు.

తలుపు తోసుకుని నవ్య గదిలోకి దూరింది. మంచం మీద హాయిగా పడుకున్న అతను కళ్ళు పెద్దవిచేసి, ఆశ్చర్యంగా చూశాడు. వీపుతో తలుపుమూసి, అతన్ని తదేకంగా చూసిందామె. అతను ఉషారుగా లేచి నిలబడ్డాడు.

“సర్‌ప్రైజ్ విజిట్! వెల్‌కమ్! నాతో నాలుగు రోజులు గడిపాక నువ్వు పాలు మరిగిన పిల్లిలా వచ్చేస్తావని నాకు తెలుసు!” అన్నాడతను గర్వంగా.

చిరునవ్వుతో నవ్య పెదాలు కొద్దిగా విచ్చుకున్నాయ్: ముందుకు నడిచి, అతనికి కొద్దిదూరంలో ఆగిందామె.

“యూ ఆర్ రాంగ్. రేపట్నుంచీ నేను రాను, విజయానంద్!” నవ్య కంఠంలో ఎగతాళి గంటలా ధ్వనించింది. అతను కళ్ళు చిట్లిస్తూ చూశాడు. మరుక్షణం అతని నవ్వు గదిలో ప్రతిధ్వనించింది.

“నిన్ను రప్పించే రిమోట్ కంట్రోల్ ఈ చేతిలో వుంది!” అతను మళ్ళీ నవ్వాడు. తటాలున అతని నవ్వు ఆగిపోయింది. నవ్య చేతిలో ప్రత్యక్షమైన రివాల్వర్ని నమ్మలేనట్టు చూశాడు.

నవ్య వెటకారంగా నవ్వింది. “నిన్ను కంట్రోల్ చేసే వస్తువు ప్రస్తుతం నా చేతిలో వుంది స్కౌండ్రల్!”

విజయానంద్ ఆమె చేతిలో నిశ్చలంగా వున్న రివాల్వర్నీ, ట్రిగర్ని చుట్టిన ఆమె చూపుడు వేలినీ కంగారుగా చూశాడు. అతని కళ్ళు అటూ ఇటూ కదిలాయి.

అతని చెయ్యి మంచంవేపు మెల్లిగా సాగింది.

"విగ్రహంలా నుంచో. కదిలితే కిందట మోకాలి చిప్ప బద్దలవుతుంది!" నవ్య హుంకరించింది. విజయానంద్ చెయ్యి తటాలున వెనక్కి జరిగింది.

"నవ్యా....తొందరపడుతున్నావ్! నాకు యేదేనా జరిగితే నువ్వు అపాయంలో చిక్కుకుంటావ్. గోపీ నీ గుట్టు రట్టు చేస్తాడు!" విజయానంద్ బెదిరింపుగా అన్నాడు.

"నీ గోపీ పదిరోజులుగా నా గుప్పిట్లో వున్నాడు. నీ దగ్గర వసూలు చేసిన పైకం పూర్తిగా వాడికి ఇచ్చేశాను. నువ్వు ఎంగిలి చేసిన ఈ శరీరాన్ని ఎంగిలి చేసే అవకాశం రెండుసార్లు వాడికి ఇచ్చాను!" నవ్య ఆగి, నవ్వుతూ చూసింది. విజయానంద్ మొహంలో ఆశ్చర్యం కోపం కలగాపులగంగా కనిపిస్తున్నాయి.

"విజయానంద్... నీకు శిక్ష విధించడానికి వచ్చాను.. నేను విధించే శిక్ష నిన్ను చిత్రవధ చేస్తుంది...."

"షటప్! నువ్వు నన్నేం చేయలేవు!"

"నీకు సినియాక్టర్, హీరో ఆఫ్ ఎస్టర్ డే రామ్ కుమార్ తెలుసా?" నవ్య ప్రశ్నించింది. అతను పళ్ళు కొరుకుతూ చూశాడు.

"నాలాగా మళ్ళీ మళ్ళీ ఏడ్చే శిక్ష నీకు విధించాలనుకున్నాను. క్షణంలో నిన్ను అంతం చేయాలన్న నా ఆలోచనని మార్చుకున్నాను. రివాల్వర్ కోసం రామ్ కుమార్ని కల్సుకున్నాను. నీ గదిలో. నీ మంచంమీదే నాకు ఆ ఐడియా వచ్చింది... డోంట్ మూవ్! నీ బలవంతంమీద నీ మంచం ఎక్కినట్టే. నా బలవంతంమీద, నేనే రామ్‌కుమార్ మంచం యెక్కాను. ఎందుకో

తెలుసా? కేవలం ఈ రివాల్వర్ కోసం కాదు ..." నవ్య ఆగి సూటిగా అతన్ని చూసింది.

"రివాల్వర్ ని మించిన ఆయుధం అతని దగ్గరుందని హఠాత్తుగా నేను తెలుసుకున్నాను. ఆ ఆయుధాన్ని సంపాయించి, నీమీద ప్రయోగించడంకోసం అతని మంచంమీద వడ్డించిన విస్తరిలా పడుకున్నాను. అతని దగ్గరున్న ఆయుధం ఏమిటో నీకు తెలుసా?" నవ్య తృప్తికరంగా నవ్వి అతని కళ్ళల్లోకి కత్తితో పొడుస్తున్నట్టు చూసింది.

"ఎయిడ్స్!"

విజయానంద్ అదిరిపడ్డాడు. నమ్మలేనట్టుగా చూశాడు. "నువ్వు నన్ను భయపెట్టలేవు! నీ సంగతి.."

నవ్య నవ్వు అతనికి అడ్డు తగిలింది. పర్సులోంచి తీసిన ఇంగ్లీషు పత్రిక కటింగ్ ని అతని ముందుకు విసిరింది. "అందులో చూడు. రామ్ కుమార్ కి ఎయిడ్స్ వ్యాధి వుందని నీకు తెలుసుంది. నీకోసం ఎయిడ్స్ ని అతన్నుండీ నాలోకి దిగుమతి చేసుకున్నాను. డాక్టర్ విలియమ్స్ ని కలుసుకుని నాకు ఎయిడ్స్ వుందని ఖాయంగా తెలుసుకుని, గ్యారెంటీ చేసుకున్నాను. ఆ తరవాత ఎయిడ్స్ ని నీకు ఎక్స్ పోర్ట్ చేశాను...."

"నో!" విజయానంద్ బొంగురుగా అరిచాడు. అతని మొహాన్ని కమ్ముతున్న చెమటని నవ్య ఆనందంతో చూసింది.

"యస్! ఎందుకేనా మంచిదని నువ్వు నన్ను రప్పించుకున్న ప్రతిసారీ నీకు డబుల్ డోస్ ఇచ్చాను! నీ శిష్యుడు గోపీ నామీద కన్నువేశాడు. వాడికీ ఓవర్ డోస్ లో ఎయిడ్స్ ఇంజెక్ట్ చేశాను, నీకు తెలీకుండా,

నువ్వు తీయించిన ఫోటోల నెగటివ్‌ని అతన్నుండి మెల్లిగా సంపాయించుకున్నాను. నీకు విధించిన శిక్ష గురించి చెప్పి. నేను వెళ్ళిపోయాక కసితో నువ్వు నన్ను బజార్లో పెట్టి నా తల్లిదండ్రుల పరువుతీయకుండా వుంటానికి ఆ పని చేశాను!" నవ్య ఆగి అతన్ని విజయగర్వంతో చూసింది.

"నువ్వు మలినం చేసిన ఈ శరీరంలో జీవించే ఇచ్ఛ ఆరోజే నాలో చచ్చిపోయింది. చచ్చిపోయే ముందు నిన్ను నాశనం చేయాలనుకున్నాను. నాకు బలిపీఠంగా నువ్వు రూపొందించిన ఆ మంచాన్నే నీకు బలిపీఠంగా మార్చాను. విజయం, ఆనందం రెండూ నీవికావు విజయానంద్!"

విజయానంద్ కళ్ళు భయాందోళనల్ని భూతద్దాల్లా చూపిస్తున్నాయి. అతని మొహం తెల్లగా పాలిపోయింది. వణికిపోతూ, బలహీనంగా మంచంమీద కూలబడిపోయాడతను.

"నన్ను అంతం చేసేసుకొని, నిన్ను వదిలేసేంత 'అబలత్వం' నాలో లేదు. ఈ రోజు నవ్య, రేపు దివ్య, ఎల్లుండి భవ్య. ఇలా ఎందరో అబలలు నీకు బలయిపోతారు. అది నా కిష్టంలేదు! నేను అనుభవించినట్టే నువ్వూ అనుక్షణం నరకం అనుభవించాలి! అనుభవిస్తావు!"

"నో!" విజయానంద్ వెర్రివాడిలా అరిచాడు.

"ఈ శుభవార్త చెప్పాక, నామీద ఏ అఘాయిత్యమూ చేయకుండా నిన్ను కంట్రోల్ చేయడానికి ఈ రివాల్వర్ పట్టుకొచ్చాను! నా గురించి నువ్వు యిప్పుడు ఎవ్వరికీ ఏమీ చెప్పలేవు. నా రహస్యం నాతో బాటే

## 43

ఎవ్వరికీ అందని చోటికి వెళ్ళిపోతుంది...."

"ఇది....ఇది....అన్యాయం....ఘోరం...." విజయానంద్ బలహీనంగా అరిచాడు.

తను బుకాయించడం లేదన్న నమ్మకం అతని మొహంలో భయం రూపంలో కనిపిస్తోంది. నవ్య సగర్వంగా నవ్వింది.

"వెళ్ళి. డాక్టర్ని కలుసుకో. నీ ఎయిడ్స్ గురించి కన్ఫర్మ్ చేసుకో! గుడ్ బై స్కౌండ్రల్!"

నవ్య వెనక్కి తిరిగి గర్వంగా నడుస్తూ గదిలోంచి వెళ్ళిపోయింది.

—: అ యి పో యిం ది :—